మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

గురువారం THURSDAY 5.12.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 180 ‖ వెల (Price) రూ.6.50

చవితి

గురువారం, సూర్యోదయం: 6-32, సూర్యాస్తమయం: 5-41. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: చవితి పగలు 12-50 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ సాయంత్రం 5-26 వరకు. వర్జ్యం: రాత్రి 9-26 నుంచి రాత్రి 11-01 వరకు. రాహుకాలం: పగలు 1-30 నుంచి పగలు 2-53 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-15 నుంచి ఉదయం 11-00 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-42 నుంచి పగలు 3-26 వరకు. అమృతకాలం: ఉదయం 10-59 నుంచి పగలు 12-36 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline



రైతుల గోడు పట్టదా?

రైతులతో చర్చలు ఎందుకు జరపడం లేదు?

గతంలో చేసిన వాగ్దానాలు ఏమయ్యాయి?

కేంద్రాన్ని నిలదీసిన ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్

› 11



మహారాష్ట్ర సీఎంగా ఫడ్నవీస్

బీజేపీఎల్పీ నేతగా ఏకగ్రీవ ఎన్నిక

నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

డిప్యూటీ సీఎంలుగా షిండే, అజిత్‌పవార్

› 11

# భయ కంపం

భూకంపంతో ఉలిక్కిపడిన తెలంగాణ

మేడారంలో భూకంప కేంద్రం

రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైన తీవ్రత

232 కిలో మీటర్ల పరిధిలో ప్రకంపనలు

హైదరాబాద్ సహా పలు ప్రాంతాల్లో ప్రభావం

భయంతో ఇండ్ల నుంచి పరుగులు తీసిన జనం

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): తెలుగు రాష్ట్రాలు బుధవారం ఉదయం ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. దాదాపు 55 ఏండ్ల తరువాత దక్షిణాదిన తీవ్ర స్థాయిలో భూమి కంపించింది. కొద్ది క్షణాల పాటు భూప్రకంపనలు చోటుచేసుకోవడంతో జనం ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. ఉదయం 7.27 గంటల సమయంలో ఉభయ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించినట్టు సీఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు తెలిపారు. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.3గా నమోదైనట్టు వెల్లడించారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. భూకంపం కేంద్రానికి చుట్టూ 232 కిలోమీటర్ల పరిధిలో దాని ప్రభావం కనిపించినట్టు పేర్కొన్నారు. తెలంగాణతోపాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లో ప్రకంపనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. ఇంతకుముందు 2018లో చివరిసారిగా తెలంగాణలో భూమి కంపించింది. కాగా 5 కన్నా అధిక తీవ్రతతో దక్షిణ భారతంలో భూమి కంపించడం 55 ఏండ్ల తరువాత ఇదే మొదటిసారి.

**మేడారంలో భూకంప కేంద్రం గుర్తింపు**

దాదాపు 55 ఏండ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఈ స్థాయిలో భూకంపం వచ్చిందని హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఎన్జీఆర్ఐ శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం నివేదికను పరిశీలించగా భూమి లోపల 40 కిలో మీటర్ల నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు తెలిపారు. ఇంతకుముందు 1969లో భద్రాచలం పరిసరాల్లో దాదాపు ఇదే తీవ్రతతో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. తాజాగా.. › 8వ పేజీలో



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం ప్రశాంతినగర్‌లోని భూకంపం ధాటికి కిందపడిన సామాన్లు



కౌశిక్‌రెడ్డి ఫిర్యాదును స్వీకరిస్తున్న బంజారాహిల్స్ సీఐ రాఘవేంద్ర

# కౌశిక్‌రెడ్డిపై కేసు

సీఐ విధులకు ఆటంకం కలిగించారని అభియోగం

విధి నిర్వహణలో ఉన్న అధికారిని అడ్డుకున్నందుకు

కేసు పెట్టామన్న హైదరాబాద్ వెస్ట్‌జోన్ డీసీపీ

బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో హైడ్రామా

ఫోన్ ట్యాపింగ్‌పై ఫిర్యాదు కోసం వెళ్లిన ఎమ్మెల్యే పాడి

తీసుకునేందుకు ముందుగా నిరాకరించిన ఏసీపీ, సీఐ!

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వచ్చే ముందే వెళ్లిపోయిన ఏసీపీ

ఎమ్మెల్యేను చూసి సీఐ కూడా వెళ్లిపోయే ప్రయత్నం

ఫిర్యాదు తీసుకోవాల్సిందేనని బీఆర్ఎస్ శ్రేణుల పట్టు

ప్రజాప్రతినిధికి మర్యాద ఇవ్వకుండా సీఐ వాగ్వాదం

కారు అడ్డగించడంతో వెనక్కి వచ్చి ఫిర్యాదు స్వీకరణ

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం హైడ్రామా నడిచింది. సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి తన ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని ఫిర్యాదు ఇచ్చేందుకు మధ్యాహ్నం 3 గంటలకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వెళ్లగా 2.55 గంటలకే ఏసీపీ వెంకట్‌రెడ్డి పీఎస్ నుంచి వెళ్లిపోయారు. ఏసీపీ సూచన మేరకు సీఐకి ఫిర్యాదు ఇద్దామని వెళ్తుండగా వారి › 5వ పేజీలో

**రాజకీయ కుట్రతోనే నాపై కేసు** › 5

పంజాగుట్ట స్టేషన్‌లో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయండి.. హైకోర్టులో మాజీ మంత్రి హరీశ్‌రావు పిటిషన్

# అప్పుల లెక్క తప్పుల తడక



కేసీఆర్ ఉద్యమ ప్రస్థానంపై ప్రచురితమైన పుస్తకాల ప్రదర్శనను బుధవారం తెలంగాణ భవన్‌లో ప్రారంభించి తిలకిస్తున్న కేటీఆర్

అబద్ధానికి అంగీలాగు వేస్తే అది రేవంత్‌రెడ్డి

తొమ్మిదిన్నరేండ్లలో 4,26,499 కోట్లు అప్పు చేస్తే

7 లక్షల కోట్లని గోబెల్స్ సిగ్గుపడేలా అబద్ధాలు

నాడు 74 శాతం అభివృద్ధి పనులకే ఖర్చు పెట్టినం

5,944 కోట్ల మిగులుతో రాష్ట్రాన్ని అప్పజెప్పినం

కేవలం 11 నెలల్లో లక్ష కోట్ల అప్పు చేసిండ్రు

60 ఏండ్ల అప్పును ఏడాదిలోనే దాటిన రేవంత్

ఒక్క హామీ నెరవేర్చకుండా, కొత్త ప్రాజెక్టేదీ కట్టకుండా ఆ డబ్బంతా ఎటుపోయినట్టు?

సీఎం బ్రదర్స్ జేబుల్లోకా? ఢిల్లీ పెద్దల ఖజానాకా?

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలదీత

## 11 నెలల్లో లక్ష కోట్ల అప్పు!

డిసెంబర్ 3 నాటికి కాంగ్రెస్ నేరుగా తీసుకున్న అప్పు **85వేల కోట్లు**

ఆగస్టు వరకు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు **29.87 వేల కోట్లు**

మొత్తంగా కాంగ్రెస్ సర్కార్ చేసిన అప్పు **114.87 లక్షల కోట్లు!**

ప్రతినెలా వడ్డీలకు రూ.6,500 కోట్లు కడుతున్నామని రేవంత్ చెప్తున్న మాటశుద్ధ తప్పు. బడ్జెట్ పత్రాల ప్రకారం నెలకు 2,900 కోట్ల చొప్పున 12 నెలలకు కట్టింది 34,730 కోట్లు మాత్రమే. మరి నెలకు రూ.3,600 కోట్లు ఎటు పోతున్నయ్? -కేటీఆర్

**మా లెక్క ఇదిగో..**

బీఆర్ఎస్ ప్రభుత్వ అప్పులపై రేవంత్‌ది దుష్ప్రచారం. పదేండ్లలో మేం తెచ్చింది 4.26 లక్షల కోట్లే. తీసుకొచ్చిన అప్పుల్లో 70-80 శాతం అభివృద్ధి పనులకు (మూలధన వ్యయం) కింద ఖర్చు చేశాం. వాటి ద్వారా నిర్మాణాత్మక ప్రగతి సాధించాం. తెలంగాణ స్వయం సమృద్ధికి బాటలు పరిచాం. అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రస్థానాన నిలబెట్టాం.

**నువ్వేం చేశావ్?**

60 ఏండ్లలో ఏ ప్రభుత్వమూ చేయనన్ని అప్పులను 11 నెలల్లోనే చేశావ్. లక్ష కోట్లకుపైనే రుణాలు తెచ్చినవ్. వాటితో ఒక్క ప్రాజెక్టు అయినా కట్టినవా? కొత్తగా ఒక్క పథకమైనా ప్రారంభించినవా? మరి అప్పులు చేసి తెచ్చిన సొమ్ము ఏమైనట్టు? ఒక్క హామీ నెరవేర్చకుండా, ఒక్క ప్రాజెక్టు కట్టకుండా, తెలంగాణ ఆదాయం ఎటు పోతున్నట్టు? ఎనుముల బ్రదర్స్ జేబుల్లోకి వెళ్తున్నదా? - కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): 'రేవంత్‌రెడ్డీ.. అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు! వడ్డీల ముచ్చట్లు కాదు.. వాగ్దానాల ముచ్చట్లు చెప్పు! అప్పులపై అబద్ధాలాడటం కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చెయ్యి!' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. తాము తొమ్మిదిన్నరేండ్లలో రూ.4,26,499 కోట్లు అప్పు చేస్తే రూ.7 లక్షల కోట్లు అని గ్లోబెల్స్ కూడా సిగ్గుపడేలా రేవంత్‌రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ › 2వ పేజీలో

# మంత్రుల భూమాయ!

రూ.10 వేల కోట్ల కుంభకోణానికి కుట్ర

సుల్తాన్‌పూర్‌లో ప్రభుత్వ భూమికి ఎసరు

ప్రస్తుతం 100 ఎకరాల్లో వెంచర్

బుల్డోజర్లతో రెండు నెలలుగా పనులు

వెంచర్ చుట్టూ భారీ ప్రహరీ నిర్మాణం

రద్దయిన ఓఆర్సీ పట్టాలతో దరఖాస్తులు

పట్టాలు మంజూరు చేస్తున్న అధికారులు

ఇద్దరు కీలక మంత్రుల భాగస్వామ్యం

గతంలో 'నమస్తే తెలంగాణ' ప్రశ్నిస్తే

తూతూమంత్రంగా కూల్చివేతలు

**400 ఎకరాలపై కన్ను**



హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఒకాయన ఉమ్మడి రాష్ట్రంలో 'పెద్ద' మంత్రిగా పని చేశారు. ఇప్పుడు కూడా ప్రభుత్వంలో రాజసంగా కీలక మంత్రి హోదాలో ఉన్నారు. మరొకాయన ప్రస్తుత ప్రభుత్వంలో 'కీలక' మంత్రిగా పనిచేస్తున్నారు. 'నంబర్' గేమ్‌లో పోటీపడుతున్నారు. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో ఉన్న దాదాపు 400 ఎకరాల ప్రభుత్వ భూమిపై 'పెద్ద' మంత్రి కన్ను పడింది. ఆ భూమిని పట్టా భూములుగా మార్చేందుకు కొత్త మంత్రిని భాగస్వామిగా చేర్చుకున్నారు. ఓ ఎమ్మెల్యే, ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేతల సాయం తీసుకున్నారు. 30 ఏండ్ల కిందటే రద్దయిన ఓనర్షిప్ రైట్స్ సర్టిఫికెట్లను (ఓఆర్సీ) తెర మీదికి తెచ్చారు. తమ అనుచరుల పేర్లతో పట్టాలు చేయిస్తున్నారు. సుల్తాన్‌పూర్‌లోని మెడికల్ డివైజెస్ పార్కు సమీపంలో › 3వ పేజీలో




**కాంగ్రెస్ పాలనలో అటకెక్కిన హామీలు**

అమలుకాని గ్యారెంటీలు, దిక్కులేని డిక్లరేషన్లు › 3

NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 85 | 90 | 162 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 112 | 185 |

Conditions Apply.

Issued in the interest of consumers

# ఇందిరమ్మ ఇండ్లపై సర్కారు మెలిక



కేంద్రం ఇస్తేనే పథకం కింద మంజూరు

విధివిధానాలు వెల్లడించని ప్రభుత్వం

అర్హతలు, విధివిధానాలపై లేని స్పష్టత

ప్రజాపాలన దరఖాస్తులు ఏమాయె?

ఇండ్ల కోసం 82 లక్షల మంది నిరీక్షణ

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): అధికారంలోకి వస్తే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఏడాది గడచినా ఆచరణపై దృష్టిపెట్టలేదు. ప్రజాపాలన కార్యక్రమంలో ప్రభుత్వానికి అందిన దరఖాస్తులు ఏమయ్యాయో? లబ్ధిదారుల ఎంపిక ఎప్పుడో? అర్హతలు, విధివిధానాలు ఏంటో కూడా చెప్పలేదు. గ్రామాలు, పట్టణాల్లో నివసించే వారికి ఎలాంటి నిబంధనలు అమలు చేస్తారో కూడా సర్కారు నుంచి స్పష్టతలేదు. ఇందిరమ్మ ఇండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుండగా 82లక్షల మంది దరఖాస్తుదారులు › 8వ పేజీలో

# కౌలు రైతుకూ భరోసా ఇవ్వాలి

నష్టపోయిన కౌలు రైతులను ఆదుకోవాలి

ఎన్నికల హామీలన్నీ కాంగ్రెస్ అమలుచేయాలి

లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం

ఇందిరాపార్కు వద్ద కౌలు రైతుల ధర్నాలో వక్తలు

హైదరాబాద్, డిసెంబర్ 4 (నమస్తే తెలంగాణ): ఎన్నికల ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చిన మేరకు కౌలు రైతులకు రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని వక్తలు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. కౌలు రైతుల కోసం ఇచ్చిన ఇతర హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో బుధవారం కౌలు రైతులతో ధర్నా నిర్వహించారు. ప్రొఫెసర్ › 7వ పేజీలో

